www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 21 నవంబరు 2025



తిరుమలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


ద్రౌపదిముర్ముకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం తిరుపతికి విచ్చేశారు. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆమె రోడ్డు మార్గంలో తిరుచానూరుకు వెళ్లి పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుమలకు బయల్దేరి వెళ్లారు. శ్రీపద్మావతి విశ్రాంతి భవనం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. రాత్రి విశ్రాంతి భవనంలో బస చేశారు. శుక్రవారం ఉదయం 9.20 గంటలకు తిరుమల క్షేత్ర పాలకుడు వరాహస్వామిని దర్శించుకుని, అనంతరం 9.50 గంటలకు శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం హైదరాబాదుకు తిరుగు ప్రయాణం అవుతారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఎస్‌పి. ఎల్.సుబ్బరాయుడు, చంద్రగిరి ఎంఎల్‌ఎ పులివర్తి నాని రాష్ట్రపతికి స్వాగతం పలికారు.


తిరుచానూరు అమ్మవారి ఆలయంలో...

విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు
- కస్తూర్బా విద్యార్థులతో కలిసి భోజనం
- విద్యార్థులతో భువనేశ్వరి ముఖాముఖి


గురుకుల విద్యార్థులతో కలిసి భోంచేస్తూ..

ప్రజాశక్తి -కుప్పం

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతం అవుతుందనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం నారా భువనేశ్వరి కుప్పం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పరమసముద్రం కస్తూర్బా గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకుల పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా పలు విషయాలను వారితో పంచుకున్నారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థులలో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయానికి షార్ట్ కట్ లేదు

పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు.. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత పిల్లలపై ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని, ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో ఆరు కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారని, తనకు తల్లిదండ్రులే స్ఫూర్తి అని తన తండ్రి ఎన్టీ రామారావు ఎంతో కష్టపడి పైకి వచ్చారని, చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారని, ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారని, ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారన్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.



పిల్లలకు విలువలతో పెంచాలి

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కష్టాలను తట్టుకుని చదువుకున్నపుడు స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేదని, ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, పి.కె.ఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, ఏ సి సి ఛైర్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, సునీతమ్మ, కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ పాల్గొన్నారు.

డికెపల్లి చెరువులో జలహారతి

హంద్రీనీవాతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం అయ్యిందని.. కృష్ణా జలాలతో కుప్పంలో సాగు, తాగునీటి సమస్యలు శాశ్వత పరిష్కారం లభించిందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ డీకే పల్లి చెరువులో కృష్ణా జలాలకు నారా భువనేశ్వరి గురువారం జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణమ్మను కుప్పం తీసుకు వచ్చేందుకు సీఎం చంద్రబాబు మరో భగీరథ ప్రయత్నం చేశారన్నారు. కుప్పం చెరువులో కృష్ణ జలాలు జల హారతి ఇవ్వడం ఎంతో సంతోషం ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కుప్పం ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు నిరంతరం పరితపిస్తున్నారని, రాష్ట్రానికి కుప్పంలో ఆదర్శంగా తీర్చిదిద్దమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

చిరు వ్యాపారులకు ఎన్టీఆర్ ట్రస్ట్ చేయూత

కుప్పం పట్టణంలో చిరు వ్యాపారులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎంతగానో చేయూతనిస్తోందని చిరు వ్యాపారం సంఘం అధ్యక్షుడు మంజునాథ్ నారా భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం పర్యటన సందర్భంగా నారా భువనేశ్వరును కలిసిన మంజునాథ్ చిరు వ్యాపారులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను వివరిస్తు వ్యాపారాలకు సమస్యలను నారా భువనేశ్వరికి తెలియజేశారు. చిరు వ్యాపారులను మరింత చేయూతనిచ్చేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నారా భువనేశ్వరి హామీ ఇచ్చినట్లు మంజునాథ్ తెలిపారు.

'ఛాయ్ రస్తా' లోగో ఆవిష్కరణ

మహిళలను వ్యాపారవేత్తలుగా తయారుచేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహా సంకల్పంలో భాగంగా డ్వాక్రా మహిళల కోసం నెలకొల్పనున్న ఛాయ్ రస్తా అవుట్ లెట్ లోగోను కుప్పంలో నారా భువనేశ్వరి ఆవిష్కరించారు. రుచి, శుచి, నాణ్యత ప్రధానంగా కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేయనున్న ఛాయ్ రస్తా అవుట్ లెట్ ముందుగా కుప్పంలో ప్రారంభించనున్నారు. కుప్పం డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) మద్దతుతో కుప్పంలో ఈ ఛాయ్ రస్తా అవుట్ లెట్ ప్రారంభం అవుతుంది. ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడంలో కుప్పంను ఓ రోల్ మోడల్ గా నిలిపేందుకు తొలి ఛాయ్ రస్తాను కుప్పంలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. మహిళలు వ్యాపారవేత్తలుగా మారేందుకు ఛాయ్ రస్తా ఒక చక్కటి అవకాశమని ఛాయ్ రస్తా సీఈఓ మైకేల్ జోషి అన్నారు. కుప్పంతో పాటు చిత్తూరు, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో త్వరలోనే ఛాయ్ రస్తా అవుట్ లెట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఛాయ్ రస్తా డైరెక్టర్స్ పోలుదాసు కిరణ్, ఒంటిపలి పూర్ణచంద్ర రావు తెలిపారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు.


హంద్రీనీవా కాల్వకు జలహారతి

సోలార్ విద్యుత్‌కు ప్రోత్సాహం : సిఎండి

ప్రజాశక్తి - కుప్పం, శాంతిపురం: కుప్పం పరిధిలో సోలార్ విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. కుప్పం నియోజకవర్గం పరిధిలోని శాంతిపురం మండలం, అబకలదొడ్డి గ్రామంలో ఎస్సీ/ఎస్టీ వినియోగదారులకు ఏర్పాటు చేసిన రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను, బల్లా వద్ద నిర్మాణ దశలో ఉన్న 33/11 కెవి సబ్–స్టేషన్ ను, సోలార్ ప్లాంట్ పనులను సంస్థ డైరెక్టర్ పి. అయూబ్ ఖాన్, చిత్తూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇస్మాయిల్ అహ్మద్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి అబకలదొడ్డి గ్రామంలో సోలార్ విద్యుత్తు వినియోగదారులు శ్రీరాములు, పద్మావతి, వెంకటమునిలతో మాట్లాడి రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ పనితీరు, వివరాలను తెలుసుకున్నారు. గహాలకు సోలార్ సిస్టమ్ ఏర్పాటు పనుల పట్ల వినియోగదారులు సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ను ఏర్పాటు చేసుకునేందుకు వినియోగదారులు ముందుకు రావడం ఆనందాయకమన్నారు. రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్ ద్వారా రోజుకి 8 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, తద్వారా వినియోగదారులు విద్యుత్ బిల్లును ఆదా చేయవచ్చని సూచించారు. అనంతరం బల్లా వద్ద ఏర్పాటు చేస్తున్న 33/11 కెవి సబ్–స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి, సబ్–స్టేషన్ ను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత బల్లా వద్ద పీఎం–కుసుమ్ పథకం కింద ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ పనుల్లో భాగంగా 4.9 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంటు పనులను పరిశీలించారు. ఈ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి కోసం గాలి మరల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సోమశేఖర్ పాల్గొన్నారు.


సోలార్ విద్యుత్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎండి

రెవెన్యూ లక్ష్య సాధనలో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ

జిల్లా రిజిస్ట్రార్ కెవిఆర్‌మూర్తి





ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 2025–26 ఆర్థిక సంవత్స రానికి చిత్తూరు జిల్లాకు మొత్తం 186 కోట్లు రెవెన్యూ లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా రిజిస్ట్రార్ కెవిఆర్ మూర్తి తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు శాఖకు రూ.105 కోట్లు లక్ష్యంగా కాగా, ఈ కాలంలోనే రూ.99.7 కోట్లు రెవెన్యూ సాధించడంలో చిత్తూరు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ముందంజలో నిలిచిందని చెప్పారు. అక్టోబర్ నెలాఖరుకు మొత్తం రెవెన్యూ సాధన శాతం 94.8 శాతం చేరిందని తెలిపారు. నవంబర్ నెలలో మొత్తం రూ.13 కోట్లు లక్ష్యంగా ఉండగా, 17వ తేదీ వరకు 7.95 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. నవంబర్‌లోనూ రెవెన్యూ వృద్ధిలో చిత్తూరు జిల్లా విశేష ప్రగతి సాధించిందని మూర్తి వెల్లడించారు. జిల్లాలోని అనేక రిజిస్ట్రేషన్ కార్యాలయాలు శాతం మేర లక్ష్యాన్ని అధిగమించాయి. ఇందులో కుప్పం 139 శాతం, నగరి 126 శాతం, పలమనేరు 114 శాతం, చిత్తూరు రూరల్ 115 శాతం, బంగారుపాలెం 100శాతం ఉందన్నారు. ఇలా నవంబర్ నెలలోనే అనేక మండలాలు నూరు శాతం పైగా రెవెన్యూ లక్ష్యం పూర్తి చేయడం రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని రిజిస్ట్రార్ మూర్తి పేర్కొన్నారు. రాబోయే నెలల్లో కూడా ఇదే వేగంతో రెవెన్యూ వసూళ్లు కొనసాగుతాయని, లక్ష్యాల్లో చిత్తూరు జిల్లా మరింత ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

తెలుగు భాష వ్యాప్తికి సత్కారం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఈ తులసినాథం నాయుడు, పుష్పలను కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించారు. తెలుగు భాషకు చేస్తున్న సేవను గుర్తించి రెండు లక్షల పుస్తకాలను ఉచితంగా పంచి పెట్టినందుకు కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీవి రమణ, యుగంధర్ బాబు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, సిద్ధార్థ పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిషేధం అమలు చేద్దాం: కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం పటిష్టంగా అమలు చేయాలని, నగర పాలక కార్యాలయం నుంచే ప్లాస్టిక్ నిషేధం అమలు చేద్దామని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పిలుపునిచ్చారు. 'స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం నగరంలో సింగల్ యూస్ ప్లాస్టిక్, నిషేధిత ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయడంలో భాగంగా గురువారం నగర పాలక కార్యాలయంలో ఏఐఐఎల్ఎస్జీ సౌజన్యంతో నగరపాలక ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధం, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. నగరపాలక కార్యాలయం నుంచే ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని, ఉద్యోగులంతా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ పర్యవేక్షణ కోసం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన 'జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ'ని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీ ప్రతినెల జిల్లాలో జరుగుతున్న ప్లాస్టిక్ నియంత్రణ అమలు కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందన్నారు. నగరపాలక ఉద్యోగులకు స్టీల్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, డీఈ రమణ, టీపీవో శుభప్రభ, ఏఐఐఎల్ఎస్జీ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, నగర పాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పదిలం.. కానరాని పరిష్కారం!

- రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణ
- భూసమస్యలతో విసిగిపోతున్న బాధితులు
- అధికారులకు, ప్రభుత్వానికి కొరకరాని కొయ్యలా భూసమస్యలు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: భూ సమస్య లు..ప్రభుత్వానికి, అధికారులకు కొరకరాని కొయ్యలా మారాయి. ప్రజా సమస్యల పరిష్కారం పేరిట స్పందన, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సులు, ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌లు నిర్వహించినా భూ సమస్యలు నానాటికీ పెరుగుతున్నాయే తప్ప పరిష్కారానికి నోచు కోవడంలేదు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న భూ సమస్యల అర్జీలే ఇందుకు సాక్ష్యం..

రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణ

రెవెన్యూ, జిల్లా అధికారుల చుట్టూ తమ భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాళ్లు అరిగేలా ప్రదక్షిణ చేస్తున్నా పరిష్కరించక పోవడంతో బాధితులు తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్న సంఘటనలు ఇటీవల చోటు చేసుకుంటున్నాయి.

– ఈనెల 17వ తేదీ కలెక్టరేట్ సాక్షిగా వికోట మండలం మిట్టూరుకు చెందిన నందిని అనే రైతు తన వ్యవసాయ భూమి వద్ద దారి సమస్య కోసం రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్‌కు తిరిగి తిరిగి తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

– గంగవరం మండలానికి చెందిన సుబ్బమ్మ ఇంటి స్థలం సమస్యతో క్రితం నెలలో యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది.

– గత నెలలోనే జీడీ నెల్లూరు మండలానికి చెందిన ఓ కుటుంబం తమ భూ సమస్య పరిష్కారాన్ని కోరుతూ కలెక్టరేట్ ఎదుట పెట్రోల్ తీసుకొచ్చి ఆత్మహత్యాయత్నానికి ప్పాడ్డారు.

32 మండలాల్లో, మూడు ఆర్డీవో కేంద్రాలు, తహశీల్దారు కార్యాలయాలు, రెవెన్యూ సర్వేయర్లు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నా రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నం పైగా గడుస్తోంది. ప్రజా సమస్యలు పరిష్కారం పేరిట రెవెన్యూ సదస్సులు, ప్రత్యేక గ్రీవెన్స్ , ప్రతి సోమవారం కలెక్టరేట్, తహశీల్దారు కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నాయి.

కొరకరాని కొయ్యలా భూ సమస్యలు

ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలంటూ ప్రభుత్వం, కలెక్టర్ పదేపదే చెబుతూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ , వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నప్పటికీ పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలు జిల్లాలో 67 వేలు ఉన్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతోంది. చిత్తూరు జిల్లాలో వారానికి 850, నెలకు 3,263 ఫిర్యాదులు సరాసరి ప్రజా సమస్యలపై వస్తున్నా యి. పరిష్కారానికి నోచుకోకుండా రీ ఓపెన్ అవుతున్న జీరో టాప్ టెన్‌లో అగ్రభాగంలో 10 ప్రభుత్వ శాఖలకు సంబంధించినవి ఉండగా ఇందులో రెవెన్యూ అగ్రభాగంలో వుంది. రెవెన్యూ సమస్యలే అత్యధిక భాగంలో వున్నాయి. సర్వే, పోలీసు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సివిల్ సప్లయిూస్, హౌసింగ్, డిఈఓ, షర్ప్ పీడీ డిఆర్ డిఏ శాఖలు సమస్యలు వున్నా అత్యధిక సమస్యలు రెవెన్యూ శాఖవే వున్నాయి.

భూసమస్యలతో విసిగిపోతున్న బాధితులు

ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లాలోని వివిధ మండలాల నుండి అర్జీదారులు పెద్ద సంఖ్యలో కలెక్టర్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇలా కలెక్టర్‌ను ఆశ్రయిస్తున్న అర్జీదారులను తిరిగి సమస్య పరిష్కారం కోసం కింది స్థాయి అధికారులకు పంపుతున్నారు. రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించకపోవడంతో బాధ్యతలు సమస్యల పరిష్కారం కోసం పదేపదే వ్యయప్రయాలకోర్చి కలెక్టరేట్‌కు రావాల్సి వస్తోంది. మండల రెవెన్యూ స్థాయి అధికారులు భూ, ఇతర సమస్యలను పరిష్కరిస్తే జిల్లా కలెక్టరేట్ వరకు వచ్చి పదే పదే జిల్లా అధికారులకు బాధితులు విన్నవించుకోవాల్సిన అవసరం రాదని అర్జీదారులు వాపోతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం, జిల్లా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కో రుతున్నారు.


కలెక్టరేట్ ఎదుట పురుగులు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన నందిని (ఫైల్‌ఫొటో)

పెత్తందారుల దౌర్జన్యం

- దళితుల భూముల ఆక్రమణకు యత్నం
- రక్షణ కల్పించాలని బాధితుల వినతి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని ఆకులకొత్తూరు గ్రామానికి చెందిన దళితుల భూములను స్థానిక పెత్తందారులు కొందరు ఆక్రమించేందుకు చేస్తున్న యత్నాలు భయాందోళనకు గురిచేస్తున్నాయని తమకు రక్షణ కల్పించాలని బాధితులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సర్వే నెంబరు 962/3బి లోని 0.60 సెంట్ల భూమిని తమ కుటుంబం గత 80 ఏళ్లుగా సాగుచేస్తూ జీవనోపాధి పొందు తుండగా, ఇటీవల కొంతమంది అగ్రకుల వ్యక్తులు దౌర్జన్యంగా తమ హక్కులు వినియోగించుకోకుండా అడ్డుకుంటున్నారని దళితులు మోహన్‌బాబు, భవానిలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ తండ్రి చిన్న గంగప్ప అడవిలా ఉన్న ఆ భూమిలో చెట్లు, పుట్టలు తొలగించి, చదును చేసి సాగుకు అనువుగా మార్చారని తెలిపారు. పక్కనే ఉన్న పెద్ద రెడ్డప్ప రెడ్డి, కళావతి, స్వరూప, జయప్రకాశ్ రెడ్డిలు ఆ భూమి తమదే అంటూ బెదిరిస్తున్నారని, మండలంలోని అధికార పార్టీ ప్రముఖుడి పేరు చెప్పి తప్పుడు కేసులతో వేధిస్తామని హెచ్చరిస్తున్నారని తెలిపారు. దళితుల బలహీనతను చూసి ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లు, సంక్షేమ పథకాలు కూడా రద్దు చేయించేందుకు కుట్రలు పన్నుతున్నారని వారు వాపోయారు. భూమిపై తమ హక్కును కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారు చిత్తూరు కలెక్టరేట్‌లో నిర్వహిం చిన పిజిఆర్ఎస్ ప్రజా వినతుల కార్యక్రమంలో అర్జీ సమర్పించగా, మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వివాదాస్పదమైన 60 సెంట్లలో తాము సాగుచేస్తున్నదే నిజమని ఎండార్స్ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. పంట వేసుకోవడానికి పిలిచిన ట్రాక్టర్లను కూడా కొందరు బెదిరించి వెనక్కి పంపిస్తున్నారని, గతంలో ప్రభుత్వం నిర్మించిన సిఐవిఎల్ బావిని కూడా పూడ్చివేశారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దళిత కుటుంబాలు ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తూ తమ భూమిని కాపాడేలా దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేలా దళితులపై జరుగుతున్న వేధింపులను ఆపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం డీకేటీ భూములకు పట్టాల మంజూరుకు అనుమతు లేకపోయినా, ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే వెంటనే పట్టాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేసినట్లు బాధితులు తెలిపారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని, ఈ దౌర్జన్యాలపై రక్షణ కల్పించాలని మండల తహశీల్దారు కార్యాలయంలో ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.


బాధిత దళితులు (ఫైల్‌ఫొటో)

తెలుగు తమ్ముళ్ల ఘర్షణ

- స్టేషన్లో టిడిపి నాయకులు
- పోలీస్ బందోబస్తు మధ్య వార్డు కమిటీ ఎన్నికలు

ప్రజాశక్తి- పుంగనూరు: రెండు రోజులుగా జరుగుతున్న పుంగనూరు మున్సిపాలిటీ టిడిపి వార్డు కమిటీ ఎన్నికల్లో రెండో రోజు గురువారం ఘర్షణ చోటు చేసుకుంది. పట్టణంలోని 15 వ వార్డులో గురువారం జరిగిన వార్డు కమిటీ ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు బాహాబాహీ తలపడ్డారు. స్థానికులు కథనం మేరకు..వార్డు కమిటీలు ఏర్పాటుకు తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. వార్డు కమిటీ ఎన్నికలు గత రెండు రోజులుగా జరుగుతున్న టిడిపి రెండు వర్గాలు కావడంతో ప్రతిచోట ఘర్షణలు జరుగుతున్నాయి. రెండో రోజు 15వ వార్డు నక్కబండలో ఎన్నికలు నిర్వహించడానికి పరిశీలకులు, పై మెన్ కమిటీ సభ్యులు వెళ్లారు. కమిటీని ఏర్పాటు చేసేందుకు టిడిపిలో మరో వర్గానికి చెందిన మధుసూదన్ రాయల్ తమ వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. పట్టణ పై మెన్ కమిటీ సభ్యులు మరొక పేరు సూచించడంతో ఘర్షణ ప్రారంభమైంది. మధుసూదన్ రాయల్ అనుచరులు, పై మాన్ కమిటీ సభ్యులు రామకృష్ణంరాజు అనుచరులు ఘర్షణ పడ్డారు. ఒకరిపై ఒకరి దాడులు చేసుకున్నారు. దీంతో పోలీసులు లాఠీ చార్జ్ కూడా చేయాల్సి వచ్చింది. సీఐ సుబ్బరాయుడు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మధుసూదన్ రాయల్, రామకృష్ణంరాజు అనుచరుడు దినేష్ ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. డిఎస్‌పి డేగల ప్రభాకర్ పుంగనూరు అర్బన్ సర్కిల్ కార్యాలయం చేరుకొని సంఘటన వివరాలు తెలుసుకున్న తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎవరి ఫిర్యాదు తమకు అందలేదని అదుపులో తీసుకున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తామన్నారు.


ఘర్షణ పడుతున్న టిడిపి కార్యకర్తలు

నవ్వుల పాలవుతున్న టిడిపి

పట్టణంలో టిడిపి వార్డు కమిటీలు ఏర్పాటుతో అన్ని చోట్ల ఘర్షణలు చోటు చేసుకోవడంతో ఆ పార్టీ నవ్వుల పాలవుతుందని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే టిడిపిలో వర్గాలు చోటు చేసుకోవడంతో నాయకత్వం విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీల ఏర్పాటుతోనే ఘర్షణలు జరుగుతుంటే ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన వైసీపీని ఎదుర్కొంటుందోనని పలు అనుమానాలకు దారితీస్తోంది. ఘర్షణలపై టిడిపి అధిష్టానం తీవ్రంగా తీసుకోకపోతే పార్టీ పుంగనూరు మున్సిపాలిటీలో నవ్వుల పాలు కాక తప్పదని పలువురు విమర్శిస్తున్నారు.

వికలాంగుల శిబిరానికి 440 అర్జీలు

పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి -కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వికలాంగుల శిబిరాన్ని కలెక్టర్ సమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సునీల్ కుమార్ స్వయంగా వికలాంగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారికి కావలసిన డిపార్ట్మెంట్లకు పంపించారు. నియోజకవర్గ స్థాయి వికలాంగుల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా వికలాంగుల అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వికలాంగుల సంబంధించి 440 అర్జీలు వచ్చాయని ఇందు లో 328 మందిని అర్హులుగా గుర్తించామని పేర్కొన్నారు. కలెక్టర్ వైద్యధికారులతో లబ్ధిదారుల గురించి అడిగి తెలుసుకున్నారు. వికలాంగులకు చేపట్టిన సౌకర్యాలను చూసి ఎంపీడీవోను, తహశీల్దారుని కలెక్టర్ అభినందించారు. వికలాంగులకు పరికరాలు గుర్తించామని, ఎక్కువగా కంటికి, చేతులు, చెవిటి సంబంధించిన వారు పాల్గొన్నారన్నారు. లబ్ధిదారులందరినీ ఆయా సచివాలయ ద్వారా నమోదు చేసి పరికరాలు అందిస్తామన్నారు. కార్వేటినగరం, శ్రీ రంగరాజపురం, వెదురుకుప్పం, పాలసముద్రం, గంగాధర్ నెల్లూరు మండలాల వికలాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, నగరి ఆర్డిఓ అనుపమ, ఎంపీడీవో చంద్రమౌళి, తహశీల్దారు నాగరాజు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజా (ఎమ్మెల్యే సోదరులు), టిడిపి నాయకులు రవి యాదవ్, డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ ,ఆర్ ఐ నరసింహులు, ఏపీవో కవిత, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న కలెక్టర్

బాలోత్సవ కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో బాలోత్సవం నిర్వహణకు బాలోత్సవ కమిటీని గురువారం పలమనేరులోని ఒక ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి తులసినాథం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా యుగంధర్ బాబు, ఉపాధ్యక్షులుగా జీవి రమణ, ధనంజయ, పుష్ప, కార్యదర్శులుగా గంటా మోహన్, సిద్ధార్థ, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారులుగా గిరిధర మూర్తి, సుదర్శనచారిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా నాగశివ ప్రసాద్, సురేష్, ఆనంద్ బెన్,డాక్టర్ దేవేంద్ర,డాక్టర్ రజిని,డాక్టర్ రాజశేఖర్, చంద్రశేఖరయ్య సలహా దారులుగా సీతారామయ్య, మాధవరెడ్డి, పలమనేరు బాలాజీ, నరసింహులు, ఆనందబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


పి తులసినాథం నాయుడు



ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌ని సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

ఖాజీల నియామకంపై హర్షం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ :ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ని నూతనంగా నియమితులైన ప్రభుత్వ ఖాజీలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చిత్తూరు నియోజకవర్గానికి ముగ్గురు నూతన ఖాజీలను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఖాజీల నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే వారికి అందించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు, నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు కాలేషా, సీనియర్ నాయకులు అత్తుభాయ్, ఇతర నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు వేగవంతం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వెదురు కుప్పం మండలం పెరంవరాళ్ళవల్లి పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టారు. గురువారం స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి, సెక్రటరీ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఈ పారిశుధ్య పనులు వేగవంతం చేశారు. ట్రాక్టర్ సహాయంతో రోడ్లకు ఇరువైపులా హరిజనవాడలో పారిశుధ్య పనులను చేపట్టారు. గ్రామ ప్రజలకు రోడ్డుకు ఇరువైపులా సమీపంలో పేడ దిబ్బలు ఎక్కడ వేయకూడదని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

వన సంరక్షణ సమితి కమిటీ సభ్యులకు సన్మానం



వనసంరక్షణ సమితి కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి బైరెడ్డిపల్లి: మండలంలోని కంబంవల్లి పంచాయతీ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఇటీవల నూతనంగా ఎన్నుకున్న వన సంరక్షణ సమితి చైర్మన్‌గా విశ్వనాథ్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా శాంతమ్మలను మండల టిడిపి అధ్యక్షులు అధ్యక్షులు బిఎం కిషోర్ గౌడ్ అధ్యక్షతన గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడ్, ఆర్.మంజునాథ్ రెడ్డి, రెడ్డప్ప, కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యంతో పాటు కంభంపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను మండల అధ్యక్షులు అభినందించారు. అటవీ రక్షణలో గ్రామస్థుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సరైన విధంగా ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత వనసంరక్షణ సమితిపై వుందని ఆయన పేర్కొన్నారు.

వంటశాల ప్రారంభం



ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన వంటశాలను గురువారం ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు. ఎన్నారై అనూష తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వంటశాల గదికి అయ్యే ఖర్చును భరించారు. ఈ సందర్భంగా ఆమె సహకారాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. ముందు ఎమ్మెల్యేకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొరబాబు, నాయకులు మురళి నాయుడు, చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు మధు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై అంగన్‌వాడీల హర్షం



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మినీ అంగన్ వాడీ కార్యకర్తలకు ఉద్యోగోన్నతులపై 48 మంది మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా అప్ గ్రేడ్ చేసి నియామక పత్రాలను అందించడంతో కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్వేటినగరం ఐసిడిసి ప్రాజెక్టు అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం లో అర్హత ఉన్న మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను గుర్తించి వారికి ఉద్యోగోన్నతులపై మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమక పత్రాలను అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు, ఎమ్మెల్యే డాక్టర్ వి యం థామస్ కు అంగన్‌వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) :సహజ ఎరువులను వినియోగించడం, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యానికి, పర్యా వరణానికి, నేలకు, రైతుకు లాభదాయకని ప్రకృతి వ్యవసాయం చిత్తూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం వ్యవసాయంపై విహెచ్ఎ, విఎఎ, విఎస్ఎ, రైతు సేవాకేంద్రం అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, టెక్నికల్ ఎంఎవో అజితా, ఆత్మ బీటీఎం దేవేంద్ర, ప్రకృతి వ్యవసాయం విభాగం ఎన్ఎఫ్ఎ నాంచారమ్మ నవీన్, ట్రైనర్లు చంద్రశేఖర్, రాజా, ప్రతాప్ పాల్గొన్నారు.

పలమనేరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా మెప్మా పీడీ రవీంద్ర



మాట్లాడుతున్న మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ , మెప్మా పీడీ రవీంద్ర

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా మెప్మా పీడీ రవీంద్రను కలెక్టర్ నియమించారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయానికి విచ్చేశారు. ఇందులో భాగంగా ఆయనకు మెప్మా సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ప్రతి బుధవారం లేదా గురువారం ప్రత్యేకంగా పలమనేరు మున్సిపాలిటీలో సమీక్షిస్తామన్నారు. కలెక్టర్ పిజిఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలకు ప్రాముఖ్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి, ఆర్వో అనిల్ కుమార్, మెప్మా మేనేజర్ బాబా, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, పలమనేరు ఎస్ఐ లోకేష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్‌తో మోసపోకుండా అప్రమత్తంగా వుండాలని చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాగయ్య కళాక్షేత్రంలో వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కేఎల్ యూనివర్సిటీ సారథ్యంలో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా తెచ్చే భయంకరమైన దుష్పరిణామాలను డీఎస్పీ వివరించారు. డ్రగ్స్ శరీరం, మెదడు పనితీరును దెబ్బతీస్తాయని, జ్ఞాపకశక్తి, నిర్ణయశక్తి తగ్గిపోతుందని వివరించారు. హృదయ సమస్యలు, ఊపిరితిత్తుల దెబ్బతినడం, లివర్ వైఫల్యం వంటి తీవ్రమైన వ్యాధులు కలుగుతాయని వివరించారు. డ్రగ్స్ వాడకం వ్యక్తినే కాకుండా కాదు, వారి కుటుంబాన్ని మొత్తం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. పీపీటీ స్లైడ్స్, వీడియోల ద్వారా డ్రగ్స్ వల్ల శరీరంలో జరిగే మార్పులను విద్యార్థులు స్పష్టంగా అర్థం చేసుకునే విధంగా వివరించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర మాట్లాడుతూ మొబైల్ ఫోన్, ఇంటర్నెట్, సోషల్ మీడియా వాడకంలో ఉన్న లాభాలు, నష్టాలను విద్యార్థులకు వివరించారు. తెలియని లింకులు, ఫిషింగ్ మెసేజెస్, ఓటిపి మోసాలు, నకిలీ ప్రొఫైల్స్ ద్వారా జరిగే సైబర్ నేరాలపై హెచ్చరించారు. చిన్న తప్పిదం, ఒక క్లిక్ వల్ల జీవితంలో పెద్ద ప్రమాదం సంభవించవచ్చన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, నెంబర్లు పబ్లిక్ చేయకూడదని సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా సోషల్ మీడియాను ఉపయోగించాలని ఆయన కోరారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ నెట్టి కంటయ్య విద్యార్థి జీవితంలో ప్రవర్తన, సంబంధాలు, నిర్ణయాల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూడ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనం యువతను లక్ష్యాల నుంచి దూరం చేస్తుందని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, వినయం, శీలం పాటిం చాలన్నారు. సమస్యలు తల్లిదండ్రులతో పంచు కోవడం జీవితంలో మంచి మార్పులకు దారి తీస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల కరస్పాండెంట్లు మహేంద్ర, భాస్కర్ నాయుడు లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిత్తూరు డిఎస్‌పి సాయినాథ్

50 శాతం రాయితీపై చాఫ్ కట్టర్లు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ ద్వారా 50 శాతం రాయితీపై అందించే 3 హెచ్‌పి 3 బ్లేడ్స్ చాఫ్ కట్టర్లు కావలసిన రైతు సోదరులు ఆధార్ కార్డు ద్వారా సమీప పశువైద్య కేంద్రాలలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని, వెదురుకుప్పం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూప సుందరి గురువారం పేర్కొన్నారు. ఈ పరికరం మార్కెట్ రేటు ప్రకారం రూ.40,500లు కాగా 50 శాతం రాయితీపై 20,250 రూపాయలకు వస్తుందని ఆమె తెలిపారు.



మంత్రిని సన్మానిస్తున్న మోహన్‌మురళి

మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: చిత్తూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి ని వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షు లు మోహన్ మురళిని రాయచోటిలో గురు వారం మర్యాద పూర్వ కంగా కలిశారు. మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని మోహన్ మురళి తెలిపారు.



కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిడిపివో

కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : కిశోర బాలికలు రుతు చక్రంలో భాగంగా వ్యక్తి గత పరిశుభ్రతపై ఆ సమయంలో ఎదుర్కొనే సమస్యలపై కార్వేటినగరం ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. సిడిపిఒ శోభారాణి కాపుకండ్రిగ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త అనిత, పద్మాపురం అంగన్‌వాడీ కార్యకర్త ఈశ్వరి , పుల్లూరు అంగన్‌వాడీ కార్యకర్త వనజ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు కిశోర వికాసం కాపు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్వేటినగరం ప్రాజెక్ట్ సిడిపిఒ శోభారాణి మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలంలోని కాపు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కిశోర బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో యాక్ట్, ఉమెన్ సేఫ్టీ వంటి అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపరువైజర్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ ఆనంద్ తెలిపారు. గురువారం ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా డేటా ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్. టెక్నీషియన్ వంటి శాఖలపై ఐటీఐ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. డేటా ఇంజనీరింగ్ శిక్షణకు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఇంటర్, లేదా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలని, అలాగే 18 నుంచి 35 వయస్సు మించ కుండా ఉండే అభ్యర్థులు మాత్రం అర్హులని 3.35 నెలలు కాలపరిమితి ఉంటుందన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్‌కు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థలకు 18 నుంచి 35 లోపు వయస్సు లోపు ఉండాలని, పదోతరగతి, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు మాత్రం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. శిక్షణా కాలపరిమితి 3.35 నెలలు మాత్రమేనని చెప్పారు. ఇతర వివరాలకు 8142500017 ఫోన్ నెంబరును సంప్రదించాలని లేదా కళాశాలలోని స్కిల్ హబ్ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.



ఓటర్ల నమోదును పరిశీలించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: క్షేత్ర స్థాయిలో ఓటర్ల నమోద ప్రక్రియను పరిశీలించాలని తహశీల్దారు షబ్బీర్ బాష అన్నారు. గురువారం మండల తహశీల్దారు కార్యాలయంలో బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఓటర్ల పరిశీలించి ప్రస్తుతం ఓటర్ల నమోదు ఉన్నాయా? క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గ్రామాలు విడిచి వెళ్లిన వారిని గుర్తించాలని, నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి మోహన్ రాజ్, పలువురు వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

వంద శాతం పంపిణీ చేయాలి

రేషన్ డీలర్లకు తహశీల్దారు ఆదేశం

ప్రజాశక్తి - రొంపిచెర్ల : రేషన్ డీలర్లు వంద శాతం రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు రేషన్ షాప్ ల ద్వారా ఇస్తున్న నిత్యావసర సరుకులను 100 శాతం పంపిణీ చేయాలని కోరారు. మండలంలోని 28 రేషన్ షాపులకు 5 షాపులలో మాత్రమే పూర్తి స్థాయిలో రేషన్ పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి తోడు మండలంలో 8825 రేషన్ కార్డులు ఉన్నాయని, అందరికీ రేషన్ బియ్యం అందిస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులకు సంబంధించిన 1139 రేషన్ కార్డులకు ఇళ్ల వద్దకు వెళ్ళి రేషన్ అందించాలని సూచించారు. ఎవరికి ఇవ్వకపోయినా రేషన్ డీలర్లపై చర్యలు ఉంటాయన్నారు. అనంతరం డీలర్లు మాట్లాడుతూ గోడౌన్ నుండి రేషన్ షాపు లకు వచ్చే నిత్యావసర సరుకుల తుకాల్లో 50 కేజీల నుండి 100 కేజీల వరకు బియ్యం తక్కువ గా వస్తోందన్నారు. స్పందించిన తహశీల్దార్ కిరణ్ కుమార్ గోడౌన్ నుండి రేషన్ షాపులకు నిత్యావసర సరుకులను తరలించేటప్పుడు తనిఖీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు, ఇంటి పట్టాలు అందిస్తాం..

జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: అర్హత కలిగిన పేదలకు ఇల్లు, ఇంటి పట్టా మంజూరు చేయిస్తామని జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇల్లు నిర్మాణానికి అందిస్తున్న రెండున్నర లక్షల రూపాయలను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. గురువారం గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయితీలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణానికి అందిస్తున్న రెండున్నర లక్ష రూపాయలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఇల్లు పట్టాలు లేని వారు స్థలం లేని వారు తమ దృష్టికి తీసుకొస్తే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని, రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న రెండున్నర లక్ష రూపాయలను అందిస్తామని తెలిపారు. లబ్ధిదారులు సచివాలయాన్ని సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్, డిజిటల్ అసిస్టెంట్ కిషోర్, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

ప్రతిభకు ప్రాధాన్యత

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ప్రతిభకు ప్రాధాన్యత ఉంటుందని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు షణ్ముగ పిళ్లై అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విజ్ఞాన అందించే పుస్తకాలు విద్యార్థి దశ నుండి అలవాటు చేసుకోవాలని చదివింది గుర్తుండి పోతుందన్నారు. అందువల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు సుశీల, విశ్రాంతి ఉపాధ్యాయులు జోహార్ హుస్సేన్ పాల్గొన్నారు.



ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -వికోట : స్థానిక శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు గురువారం ఘనంగా నిర్వహించారు. చివరి రోజు విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, పద్యాలు, క్విజ్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. స్థానిక కళాభారతి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ వి రఘుపతి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షులు రాంబాబు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, గ్రంథాలయాలకు ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి పుస్తకాలను చదివ్వి ్ఞనాన్ని పెంచుకోవాలని సూచించారు. పార్టీ కార్యదర్శి ఈశ్వర్ గ్రంథాలయాల నాగరికత గురించి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ ధీరజ్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వాడకం తగ్గించి పుస్తకాల ద్వారా ్ఞనాన్ని పెంచుకోవాలని సూచించారు. యూనిట్ ఇన్‌చార్జి, శబరిస్ మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి విద్యార్థి సందర్శించి న్యూస్ పేపర్లను చదవడం, జనరల్ నాలెడ్జ్ సంబంధించిన పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు గౌస్ పీర్, రాము, కేశవ్, బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు టి మంజుల రమేష్, కిశోర్, మోహన్, గ్రంథాలయ అధికారి మొహమ్మద్ వాహబ్, గ్రంథాలయ పాఠకులు , విదార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రాంబాబును సన్మినిస్తున్న పుర ప్రముఖులు

కో ఎడ్యుకేషన్ కళాశాలను ఏర్పాటు చేయండి


ప్రజాశక్తి -యాదమరి: యాదమరి మండలంలోని ఏకైక బాలికల ఇంటర్ మీడియట్ కాలేజి కె గొల్లపల్లె హైస్కూలులో మాత్రమే వుందని, దానిని కో ఎడ్యుకేషన్‌గా మార్చాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్‌కు విన్నవించారు. యాదమరి మండలంలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు నాలుగు వందలపైగా బాల బాలికలు 10తరగతి చదువుతున్నారని, ఇందులో బాలురు, చిత్తూరు లోని ప్రైవేట్ కాలేజి ,ప్రభుత్వ కాలేజి వెళ తున్నారన్నారు. ఇది పేద విద్యార్థుల తల్లిదండ్రులకు వ్యయ ప్రయాసలతో కూడిన పని అని కె గొల్లపల్లె హైస్కూ లు ప్లస్ ను కోఎడ్యు కేషన్ కాలేజిగా మార్చితే మండల విద్యార్థులకు సౌకర్యవంతంగా వుంటుందని పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె కనకాచారి, జిల్లా తెలుగునాడు అధ్యక్షులు వై మధుసూదన్, ఎపిపిజిటిఎ రాష్ట్ర కౌన్సిలర్ కె దామోదర రెడ్డి, పీడీ చిట్టిబాబు, పిఅర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ జె భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆధార్ నమోదు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు ప్రక్రియను ఎంపీడీవో సివిఎస్‌వి ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆధార్ నమోదులో పాల్గొని అప్‌డేట్ చేసుకుంటేనే ప్రభుత్వం అందించే విద్యా కానుకలు ,తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. అనంతరం పెద్ద ఉప్పరపల్లి, నంజంపేట, సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీరు సమస్య రాకుండా ప్రజలకు నిరంతరం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జగదీష్ మణికుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





సహకార రంగం బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : సహకార రంగాన్ని మరింత బలో పేతం చేయడమే లక్ష్యం గా అడుగులు వేయా లని పీఏసీఎస్ అధ్యక్షు లు బాలాజి అన్నారు. సొసైటీ కార్యాలయం ఆవరణంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి సహకార జెండాను ఎగరవేశారు. పీఏసీఎస్ సీఈవో తులసి పిళ్లై మాట్లాడుతూ 'ఆత్మనిర్భర సాధకాలు సహకార సంఘాలు' అనే అంశంపై వారోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సిబ్బంది శేఖర్, గుణశేఖర్, తనికచలం, కార్తీక్, లేపాక్షి తిరుమల, వరప్రసాద్, నిర్మల, డైరెక్టర్లు, ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి -సోమల: ప్రకృతి వ్యవసాయంపై రైతులు శ్రద్ధ చూపే విధంగా శిక్షణ పొందిన వారు రైతులకు అవగాహన కల్పించాలని పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్ కోరారు. మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గ విఏఏ, విహెచ్ఏ, విఎస్ఏ లకు మూడు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు నియోజకవర్గంలోని 45 మంది శిక్షణ ఇచ్చారు. నవధాన్యాలు, కషాయ ద్రావణాలు, విత్తన గుళికలు తయారీ, ఆర్డీఎస్, 365 రోజుల గ్రీన్ కవర్ తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పై మూడు రోజులు శిక్షణను రైతు సేవా కేంద్ర సిబ్బందికి చిత్తూరు జేడీఏ మురళి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణకు పలమనేరు డివిజన్, ఆర్ఎస్‌కె సిబ్బంది హాజరయ్యారు. పలమనేరు ఎడిఎ సావిత్రి, ఎంఏవో ,సంధ్య ,పలమనేరు ,బైరెడ్డి పల్లె, వి కోట, గంగవరం, పెద్ద పంజాని మండలం లో పనిచేసే ఆర్ఎస్‌కె సిబ్బంది హాజరయ్యారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - రొంపిచర్ల: రొంపి చర్ల మండలం చంచం రెడ్డి గారి పల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన 11 కెవి సబ్ స్టేషన్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ వల్ల 24 గంటలు విద్యుత్తును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. టౌన్ ఫీల్డర్ వలె త్రీఫేస్ విద్యుత్తును గ్రామ ప్రజలకు కూడా నిరంతర విద్యుత్ సౌకర్యం కలుగుతుంది. ఈ సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ఉంటుందని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు టిడిపి నాయకులు ఏఎంసీ డైరెక్టర్ దేవలపల్లి చంగల్ రెడ్డి రఘునాధ, చంద్రగిరి మనోజ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, మస్తాన్ లైన్ మెన్ రెడ్డప్ప, సైట్ కాంట్రాక్టర్ రామ్ శివారెడ్డి, సైట్ ఇంజనీర్ సుశాంత్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టిడిపి నాయకుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కార్వేటినగరం: కలెక్టర్ సుమిత్ కుమార్‌కు కార్వేటినగరం మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ప్రజల కార్యదర్శి రాజా (ఎమ్మెల్యే సోదరులు) జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, గురువారం కార్వేటినగరం మండలంలో వికలాంగుల వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి అవసరమైన వస్తువులు అందించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్క రించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రంథాలయ డైరెక్టర్ మునుస్వామి, టిడిపి నేతలు గోపి, మంజు, లయన్ క్లబ్ డిస్టిక్ చైర్ పర్సన్ మహేష్, కడ ప్రేమ్ కుమార్, ఎంఈఓ రాజారాం చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఇన్‌చార్జ్ అప్పు ఈ కార్యక్రమంలో కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, గ్రంథాలయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి పర్యటనను

విజయవంతం చేయాలి: టిడిపి

ప్రజాశక్తి- రామకుప్పం: ముఖ్య మంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి రామకుప్పం మండల పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామరాజ్ నాయక్ కోరారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు హంద్రీ– నీవా సుజల స్రవంతి ద్వారా కృష్ణా జలాలతో నిండిన విజలాపురం పెద్ద చెరువు వద్ద జలహారతి, అనంతరం అనిగనూరులో వాసవి కళ్యాణమండపం లో మహిళలతో ముఖాముఖి, బళ్ళలో మహిళలతో సమావేశంలో ఆమె పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాలకు కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

ఏనుగుల సంచారం

హడలుతున్న ప్రజలు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని పచ్చారు మాకులపల్లి, ననియాల గ్రామ అటవీ సరిహద్దు ప్రాంతంలో జంట ఏనుగులు సంచరిస్తూ స్థానిక రైతులను, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అత్యధికంగా వరి పంటలను తిన్నంత తిని, తొక్కి నాశనం చేస్తున్నాయి. ఏనుగులను లోతట్టు ప్రాంతానికి మళ్లించేందుకు అటవీ సిబ్బంది, ట్రాకర్లు విశ్వ ప్రయత్నం చేసి విఫలమవుతున్నారు. ఏనుగులను ఒక ప్రాంతం నుండి అడవిలోకి మళ్లిస్తుంటే, పంటలు తిని రుచి మరిగిన జంట ఏనుగులు మరో ప్రాంతంలో పంటలపైకి దూసుకొస్తున్నాయి. అటవీ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కుంకీ ఏనుగు లు జయంత్, వినాయకలను తీసుకొచ్చి పంటలపై దాడి చేయకుండా చర్యలు తీసు కోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి -బంగారుపాలెం: బాలిక అదృశ్యమైందని సీఐ శ్రీనివాసులు తెలిపారు . గురువారం మండలంలోని నల్లంగాడు గ్రామానికి చెందిన ఓ బాలిక మంగళవారం నుండి కనబడ లేదని వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.